మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :160 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 06-11-2024 పేజీలు :4 వెల : 2రూ


## తెలంగాణలో కులగణన దేశానికే ఆదర్శం అవుతుంది:



**నమస్తే హైదరాబాద్ :** కులగణన ద్వారా దేశంలో ఏ వర్గం ప్రజలు ఎంతమంది ఉన్నారో తెలుస్తుందని.. తెలంగాణలో చేపట్టనున్న కులగణన ప్రక్రియ దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. దీని ద్వారా దేశ అభివృద్ధి, రాజకీయ స్థితిగతులు మారతాయన్నారు. కుల గణన ద్వారా అభివృద్ధి ఫలాలు వారికి ఏ విధంగా అందించవచ్చనే అంశంపై స్పష్టత వస్తుందని తెలిపారు. అయితే, కొందరు ఈ వాస్తవాలు బయటకు రావొద్దని భావిస్తున్నారని ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోదీ ఇప్పటివరకు కులవివక్షపై ఎందుకు మాట్లాడలేదని రాహుల్ ప్రశ్నించారు. తాము అధికారంలోకి వస్తే రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తేస్తామన్నారు. ప్రపంచంలో ఎక్కువ అసమానతలు కలిగిన దేశంగా భారత్ ఉందని.. కులవివక్ష ఉన్న దగ్గర అసమానతలు మరింత ఎక్కువగా ఉంటాయని అన్నారు. దేశంలోని పలు వ్యవస్థలు, కంపెనీల్లో ఎంతమంది దళితులు, బీసీలు ఉన్నారు. ఈ వివరాలు అడిగేందుకు ఎందుకు భయపడుతున్నారు. వీటిని అడ్డుకునే వాళ్లు వాస్తవాలు బయటకు రాకుండా చేయాలని చూస్తున్నారు.. అంటూ రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన కార్యక్రమం నేపథ్యంలో మంగళవారం రాహుల్ గాంధీ హైదరాబాద్ లో పర్యటించారు. బోయిన్‌పల్లి ఐడియాలజీ సెంటర్‌లో జరిగిన సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాలు, బీసీ సంఘాల నేతలతో మాట్లాడటంతోపాటు.. కులగణన ప్రాధాన్యతను రాహుల్‌గాంధీ వివరించారు. కులగణనను సమగ్రంగా జరిపించే బాధ్యతను తాము తీసుకుంటామని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు.

సామాజిక న్యాయానికి కట్టుబడి ఉన్నాం: రేవంత్ రెడ్డి

తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కులగణనను సమగ్రంగా జరిపిస్తామని తెలిపారు. ఇటీవల గ్రూప్-1 పరీక్షలు సమర్థంగా నిర్వహించామని.. అందులో ఎక్కువమంది ఓబీసీ అభ్యర్థులే ఉన్నారని చెప్పారు. రాహుల్ గాంధీ జోడో యాత్రలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చిన హామీలకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. 2025లో కేంద్రం జనగణనతో పాటు కులగణన కూడా చేయాలని కేబినెట్‌లో తీర్మానం చేశామని తెలిపారు.

## మళ్లీ రంగంలోకి..



**నమస్తే హైదరాబాద్ :** అక్రమణలపై ఉక్కుపాదం మోపిన హైడ్రా.. కాస్త విరామం ఇచ్చింది. అతి త్వరలో అంతకుమించి అనేలా యాక్షన్ షురూ చేయబోతున్నట్టు తెలుస్తోంది. ఇందులోభాగంగా మియాపూర్ స్టాలిన్‌నగర్‌లోని సర్వే నంబర్ 100, 101లపై దృష్టి సారించింది. ఈ సర్వే నంబర్లలో దాదాపు 550 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అందులో వంద ఎకరాలకు పైగా భూములు అన్యాక్రాంతమయ్యాయి. ఇప్పుడా భూములపైనే ఆరాతీస్తోంది హైడ్రా. ఉమ్మడి రాష్ట్రంలో మియాపూర్ భూముల్ని వేలం వేసేందుకు అప్పటి ప్రభుత్వాలు ప్రతిపాదించాయి. అయితే సుప్రీంకోర్టులో కేసులు ఉండటంతో ఏమీ చేయలేకపోయారు. ఈ క్రమంలో అధికారులు చర్యలు తీసుకుంటే బాగానే ఉండేది. కానీ అంతులేని నిర్లక్ష్యం వహించడంతో కబ్జాకోరులు పేట్రేగిపోయారు. పక్కా సర్వే నంబర్లు, బై నంబర్లతో పెద్ద సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరిగాయి.

ఇక మియాపూర్ భూములు తమకు ఇవ్వాలంటూ వేలాది మంది మహిళలు ఆక్రమించుకునేందుకు ప్రయత్నించడం అప్పట్లో హెచ్‌ఎండీఏను ఉలిక్కిపడేలా చేసింది. మొదట్లో గుడిసెలు వేసుకునేందుకు ప్రయత్నించారు వాళ్లంతా. ఆ తర్వాత గుడి నిర్మాణానికి సిద్ధమయ్యారు. వారిని సముదాయించేందుకు పోలీసులు అన్ని రకాల ప్రయత్నాలు చేశారు. 144 సెక్షన్ విధించినా పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో చివరకు లాఠీఛార్జ్ చేయాల్సి వచ్చింది. 105 ఎకరాలు మాయమైనట్టు గుర్తింపు 2లో

## ఈనెల 8న సీఎం రేవంత్ రెడ్డి మూసీ పునరుజ్జీవ పాదయాత్ర..

**నమస్తే హైదరాబాద్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్రపై రాజకీయవర్గాల్లో ఆసక్తి నెలకొంది. వలిగొండ టూ బీబీనగర్.. 6 కిలో మీటర్ల మేర పాదయాత్ర చేపట్టనున్నారు సీఎం రేవంత్. మూసీ పునరుజ్జీవం ప్రాజెక్ట్‌ను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది తెలంగాణ ప్రభుత్వం. ఈ ప్రాజెక్ట్ మొదలుపెడుతున్నామని ప్రకటించగానే దీనిపై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. అయినా ప్రభుత్వం మాత్రం ముందుకే వెళ్తుంది. మూసీకి పునరుజ్జీవం పోసి నల్గొండ ప్రజల కష్టాలు తీర్చుతామని అంటోంది. ఈ క్రమంలో మూసీ వెంట ఉన్న ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు స్వయంగా పాదయాత్ర చేపట్టబోతున్నారు సీఎం రేవంత్ రెడ్డి. తన జన్మదినం సందర్భంగా నవంబర్ 8న కుటుంబ సమేతంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయనున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై %ఉణూ% అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. ఆపై జిల్లా అధికారులతోనూ సమీక్ష చేపడుతారు. దర్శనం అనంతరం రోడ్డు మార్గాన వలిగొండ మండలం సంగెం గ్రామానికి చేరుకుంటారు సీఎం రేవంత్‌రెడ్డి. భువనగిరి



నియోజకవర్గ పరిధిలో బొల్లేపల్లి, సంగెం, భీమలింగం వంతెన వరకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టే మూసీ పునరుజ్జీవ ప్రజా చైతన్యయాత్రలో సీఎం పాల్గొంటారు. ఆ తరువాత మిషన్ భగీరథ పథకంలో భాగంగా మల్లన్న సాగర్ నుంచి యాదాద్రి జిల్లాకు మంచినీటి సరఫరా కోసం నిర్మించనున్న పైప్‌లైన్ ప్రాజెక్ట్ పైలాన్‌ను ఆవిష్కరిస్తారు.

## పోలీస్ టూ పాలిటిక్స్..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో మరికొద్ది రోజుల్లో ఉమ్మడి కరీంనగర్- మెదక్- నిజామాబాద్- ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన పట్టాభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయా పార్టీల్లోని ఆశావాహులు టికెట్ కోసం ఇప్పటి నుంచే తమ ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇదిలా ఉంటే.. రాజకీయ నేతలే కాకుండా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రభుత్వ ఉద్యోగులు కూడా సిద్ధమవుతున్నారు. ప్రజాక్షేత్రంలోకి దిగేందుకు తమ సర్వీసులను సైతం తృణప్రాయంగా వదులుకుంటున్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు గానూ.. గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పులి ప్రసన్న హరికృష్ణ ఇప్పటికే తన ఉద్యోగానికి రాజీనామా చేయగా.. ఇదే పాటలో మరో పోలీస్ అధికారి కూడా నడవటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు.. డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న మదనం గంగాధర్.. తన ఉద్యోగానికి రాజీనామా చేశారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు చెందిన గంగాధర్.. అత్యంత నిరుపేద కుటుంబంలో జన్మించారు. 22 ఏళ్లకే తొలి ప్రయత్నంలో ఎస్సైగా ఎంపికై.. అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం డీఎస్పీ స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారు. విధి నిర్వాహణలో గంగాధర్ చేసిన సేవలకు కఠిన సేవా, ఉత్తమ సేవా, ముఖ్యంత్రి సర్వోన్నత పతకాలు పొందారు. ఇప్పటివరకు సుమారు 200 రివార్డులను గంగాధర్ తీసుకున్నారంటే.. వృత్తిపట్ల ఆయన ఎంత నిబద్ధతతో ఉన్నారన్నది అర్థమవుతోంది. ఇటీవల టీఎస్పీఎస్సీ పరీక్షల పేపర్ లీక్ కేసు విచారణలోనూ గంగాధర్ పాల్గొనటం గమనార్హం. కాగా.. ఇన్నాళ్లు సిన్సియర్ పోలీస్ ఆఫీసర్‌గా సేవలందించిన గంగాధర్.. ఇక ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. అందుకు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే సరైనవిగా భావించి.. తన ఉద్యోగానికి కూడా రాజీనామా చేశారు. కాగా.. త్వరలో జరగబోయే ఎన్నికల్లో నిలిచి తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు గంగాధర్. అయితే.. స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతారా.. లేదా ఏదైనా పార్టీ తరపున పోటీ చేస్తారా అన్నది మాత్రం ఇంకా ప్రకటించలేదు. ఇదే క్రమంలో.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా బోయినపల్లి మండలం గుండన్నపల్లికి చెందిన ప్రొఫెసర్ పులి ప్రసన్న హరికృష్ణ కూడా ఏదైనా రాజకీయ పార్టీ నుంచి పోటీ చేస్తారా.. లేదా ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తారా అన్నది ప్రకటించలేదు.

## కేంద్ర ప్రభుత్వంలో సిబ్బంది కొరత..



**నమస్తే హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం సిబ్బంది కొరతను ఎదుర్కొంటోంది. ఇందుక్కారణం పెద్ద సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉండడమే. ప్రతి 4 పోస్టులకు 1 ఖాళీగా ఉందని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. వేతనాలు, భత్యాలు అంశంపై కేంద్ర ఆర్థిక శాఖ విడుదల చేసిన ఒక నివేదిక ప్రకారం 2023 మార్చి 1 నాటికి కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో 24% పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే మంజూరైన పోస్టుల సంఖ్య కూడా క్రమేణా తగ్గిపోతుందని నివేదిక పేర్కొంది. నివేదిక ప్రకారం కేంద్ర పాలిత ప్రాంతాలను కలుపుకుని కేంద్ర ప్రభుత్వంలో మొత్తం 40 లక్షల సాధారణ ఉద్యోగాలు ఉన్నాయి. అంటే ఇవి కేంద్ర హోంశాఖ, రక్షణ శాఖ పరిధిలో ఉన్న సాయుధ బలగాల పోస్టులతో సంబంధం లేనివి. వీటిలో 9.7 లక్షల పోస్టులు ఖాళీగా పడి ఉన్నాయి. అంటే మొత్తం పోస్టులు 40 లక్షలతో పోల్చితే దాదాపుగా నాలుగో వంతు. ఈ ఖాళీల్లో అత్యధికంగా గ్రూప్-%జ% (నాన్ గెజిటెడ్) కేటగిరీలో 33 శాతానికి పైగా ఖాళీలు ఉండగా, గ్రూప్-%దీ% (గెజిటెడ్)లో 16% వరకు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇంత పెద్ద సంఖ్యలో ఖాళీలు ఏర్పడడానికి కారణాలను నివేదికలో ప్రస్తావించినప్పటికీ.. నియామక ప్రక్రియలో జాప్యమే ఖాళీల సంఖ్య పెరగడానికి ముఖ్య కారణమని ఉద్యోగ సంఘాలు చెబుతున్నాయి. పదవీ విరమణల కారణంగా ఏర్పడుతున్న ఖాళీలను ఆ మేరకు భర్తీ చేయకుండా, ఆ పని చేసేందుకు వివిధ ఏజెన్సీలకు ఔట్ సోర్సింగ్ ఇవ్వడం కూడా ఒక కారణమని ఆరోపిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాంట్రాక్ట్ పద్ధతిలో కొందరిని, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కొందరిని తీసుకుంటున్నాయి. ఈ విధానం ప్రభుత్వాలపై ఆర్థిక భారాన్ని చాలా వరకు తగ్గిస్తున్నాయి. మరోవైపు రోజువారీ ప్రభుత్వ కార్యాకలాపాలు ఎలాంటి ఆటంకం లేకుండా 2లో

# మళ్లీ రంగంలోకి..

పేదల దండయాత్రతో హెచ్ఎండీఏ అధికారుల్లో కదలిక వచ్చింది. ముందుగా భూముల లెక్క తీశారు. రికార్డుల్లో 105 ఎకరాలు మాయమై.. 445 ఎకరాలు ఉన్నట్టు గుర్తించారు. ఉన్న భూమిలో రెండు కోట్ల 65లక్షల రూపాయలతో ఫెన్సింగ్ వేయాలని టెండర్లు పిలిచారు. కానీ ఆ పనులు కూడా పట్టాలెక్కలేదు. చూస్తుండగానే వందెకరాలకు పైగా సర్కారు భూమి.. అక్రమార్కుల పాలయింది. ఎకరాకి కనీసం 30కోట్ల వరకు ఉంటుందని అంచనా. అంటే హెచ్ఎండీఏ అధికారుల నిర్లక్ష్యంతో 3వేల కోట్లకు పైగా విలువైన భూములు అన్యాక్రాంతమయ్యాయి. లేటెస్ట్‌గా ఈ కబ్జాకాండపై గురిపెట్టింది హైడ్రా. ప్రభుత్వ భూమి ఎంత.. కబ్జాకి గురైందన్న వివరాలు సేకరిస్తోంది.

సర్కారు భూములకు రిజిస్ట్రేషన్ చేసిందెవరు?

సర్వే నంబర్ 100, 101లో ఉన్న భూమి ఎంత? ఎన్ని ఎకరాల్లో నిర్మాణాలు వెలిశాయి? నిర్మాణాలు చేపట్టిన వాళ్లకు రిజిస్ట్రేషన్ చేసిందెవరు? ఏయే స్థాయి అధికారులు సహకరించారన్న కోణంలో హైడ్రా ఆరాతీస్తోంది. కూల్చివేతల మొదలయ్యాక ఎవరైనా కోర్టుకెళ్లినా.. ఎలాంటి ఇబ్బందుల్లేకుండా చాలా పకడ్బందీగా వ్యవహరిస్తోంది హైడ్రా. ఈ సారి కూల్చివేతలు మొదలెడితే.. ఎవరొడ్డొచ్చినా ఆగేదేలే అన్నట్టుగా ముందుకెళ్లాలని భావిస్తోంది హైడ్రా..

# 8 న జరుగు ధర్మ యుద్ధ సన్నాక సదస్సును విజయవంతం చేయండి



ధర్మసాగర్ (నమస్తే హైదరాబాద్) :ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఏస్ సీ బీ సీ కాలనీ సమీపంలో బొడ్డు శాంతి సాగర్ యం ఆర్ పీ ఏస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించచడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మంద రాజు మాదిగ యం ఆర్ పీ ఏస్ %డ% యం యస్ పి జిల్లా కో ఆర్డినేటర్ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 8న ధర్మసాగర్ మండల కేంద్రంలో జరుగు ధర్మ యుద్ధం మహాసభ సన్నాహక సదస్సు నిర్వహించచడం జరుగుతుంది కావున ధర్మసాగర్ ,వేలేరు, భీమదేవరపల్లి, ఎలుకతుర్తి, హసన్పర్తి, హనుమకొండ, కాజీపేట, మండలాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో యం ఆర్ పీ ఏస్ %డ% యం ఏస్ పీ అనుబంధ సంఘాల నాయకులు ఏక్ శంకర్ మాదిగ యం ఆర్ పీ ఏస్ రాష్ట్ర కార్యదర్శి , గద్దల సుకుమార్ మాదిగ యం ఆర్ పీ ఏస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు , గంగారపు శ్రీనివాస్ మాదిగ యం యస్ పి హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి , కొట్టే కళ్యాణ్ మాదిగ యం ఆర్ పీ ఏస్ మండల్ నాయకులు , చిలక రాజు మాదిగ యం ఆర్ పీ ఏస్ మండల్ నాయకులు, మాచర్ల బాబు మాదిగ వి ఇచ్ పి ఎస్ మండల కన్వీనర్ , చిలుక సాంబయ్య మాదిగ, మాచర్ల వెంకటేష్ మాదిగ, మునగాల శ్రీను మాదిగ, నక్క రమేష్ మాదిగ, బొడ్డు క్రాంతి రణదేవ్ మాదిగ, కొట్టే బాబు మాదిగ, పొన్నాల స్టాలిన్ మాదిగ, కనకం ప్రకాష్ మాదిగ , తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వంలో సిబ్బంది కొరత..

సాగిపోతున్నాయి. దీంతో ప్రభుత్వాలు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాలకే ఎక్కువగా మొగ్గుచూపుతున్నాయి.

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని ఖాళీలను భర్తీ చేసే ప్రక్రియను కూడా కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. 'పీఎం రోజ్‌గార్ మేళా' పేరుతో వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఖాళీలను భర్తీ చేస్తోంది. అలా నియమించినవారికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నియామక పత్రాలను అందించారు. ఇలా ఇప్పటి వరకు 13 రోజ్‌గార్ మేళాలను నిర్వహించగా.. చివరి మేళాలో 51,000 మందికి నియామక పత్రాలను కేంద్ర ప్రభుత్వం అందజేసింది.

# రాహుల్ గాంధీ సభకు తరలి వెళ్లినపీఏసి, ఎమ్మెల్యే చైర్మన్ ఆరెకపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్( శేరిలింగంపల్లి న్యూస్) తెలంగాణలో జరగనున్న సమగ్ర కులగణన సర్వేలో భాగంగా బోయిన్ పల్లిలో జరిగిన సమీక్షా సమావేశానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి భారీ వాహన శ్రేణితో పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ప్రారంభించనున్న సమగ్ర కులగణనపై ప్రజలు, మేధావులు, పౌర హక్కులు, విద్యార్థి, కుల సంఘాల నేతలు, వివిధ సామాజిక వర్గాల వారి సలహాలు, సూచనలు స్వీకరించడానికి హైదరాబాద్ వచ్చిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలకడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బయలు దేరడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుల గణన చేపట్టడం చాలా గొప్ప విషయం అని, ఎన్నో ఏండ్ల కల నేటితో నెరవేరుతుందని, సమగ్ర కులగణన చేపట్టడం హర్షించదగ్గ విషయం అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.

# చదువుల బిడ్డకు ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాం రెడ్డి కానుక



ధర్మసాగర్ నవంబర్ 5 నమస్తే హైదరాబాద్ ఎం బి బి ఎస్ లో సీట్ పొందిన పేద వైద్య విద్యార్థికి బహుమతిగా రూ.15 వేలు అందించిన రామన్న ధర్మసాగర్ మండలం దేవనూరు గ్రామానికి చెందిన పొడిశెట్టి పల్లవి, ఇటీవల ఎంబిబిఎస్ లో అర్హత సాధించి సీటు పొందడం జరిగినది. కాగా నారాయణగిరి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాం రెడ్డి ఆమెను ప్రోత్సాహించి వారి పై చదువుల కోసం రూ.15వేల రూపాయలు బహుమతిగా అందించారు. రానున్న రోజుల్లో మరింత గొప్పగా చదువులో రాణించి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యాకూబ్ పాషా దేవనూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి బిజెపి నాయకులు మజ్జిగ లింగం పొడిశెట్టి రాజు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

# మత్తు పదార్థాల వినియోగం నిషేధం పై ఆశ కార్యకర్తలకు అవగాహన



నాగారం, నమస్తే హైదరాబాద్ :(నవంబర్ 5) మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ కార్యకర్తలకు మత్తు పదార్థాల వినియోగం నిషేధం పై అవగాహన కార్యక్రమం నిర్వహించచడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఎక్కువగా పిల్లలు మత్తు పదార్థాల బారిన పడి అనారోగ్యానికి, సమాజానికి హాని కలిగించే అవకాశం ఉన్నది కనుక ఆశ కార్యకర్తలు వారికి, వారి తల్లి తండ్రులుకు అవగాహన కల్పించాలని తెలిపారు. గంజాయి, కొకైన్, సిగరెట్లు, మత్తు ఇంజక్షన్లకు ఆకర్షితులై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అలా గురికాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన కల్గిఉండే విధంగా సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ మాలోతు బిచ్చునాయక్, హేచ్ఇ విమలమ్మ, పిహెచ్ఎన్ అరుణ కుమారి, సూపర్ వైజర్ రామచంద్ర, వినోద, ఎం ఎల్ హెచ్ పి లు, అరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు మరువలేనివి

## కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్




నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):ప్రపంచవ్యాప్తంగా లయన్స్ క్లబ్ సేవలు అవసరమైన ప్రతి సందర్భంలోనూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయని బహుశా ఇలాంటి సంస్థ ప్రపంచంలోనే మరొకటి లేదని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు బాలనగర్ లో లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన హాస్పిటల్ ఎక్స్టెన్షన్ బ్లాక్ కు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా ఈరోజు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బండి రమేష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎక్కడైనా ప్రజలు ఆపద సమయంలో ఉంటే తన ఆపన్న హస్తాన్ని ఇచ్చి లైన్స్ క్లబ్ ఆదుకుంటుందన్నారు. ప్రజలకు సేవ చేయడంలో లయన్స్ క్లబ్ ముందుంటుందన్నారు. లైన్స్ క్లబ్ సేవలు మరువలేనివని అన్నారు. జబ్బు వచ్చిన తర్వాత చికిత్స తీసుకునే కంటే ఆ జబ్బు రాకుండా చూసుకోవడం మంచి పరిణామం అని రమేష్ పేర్కొన్నారు లయన్స్ క్లబ్ సేవలు గ్రామాల్లోకి సైతం వెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, పులి శివకుమార్ గౌడ్, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గంధం రాజు, సంజీవ, డివిజన్ ప్రెసిడెంట్ మధు గౌడ్, బాల నరసింహ, అనిల్, నరేందర్ భరత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు ఇబ్బంది పెడుతున్న డంపింగ్ యార్డ్

## ప్రభుత్వం స్పందించాలని కోరిన సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



కాజీపేట్ నవంబర్ 5 (నమస్తే హైదరాబాద్ ): కాజీపేట మండలం రావి నారాయణరెడ్డి కాలనీ సిపిఐ సమావేశం గుగులోతు రమేష్ అధ్యక్షతన జరిగినది ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో డంపు యాడ్ .ద్వారా ఈ ప్రాంతంలో. చెత్తాచెదారంతో.. కాలపెట్టడం పొగద్వారా కాలుష్యం ప్రజలు నానా అవసరం ప్రజలు దశలవారీగా గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ప్రాంత ప్రజలు స్థానిక ఎమ్మెల్యేలు వినతి ఇవ్వడం జరిగింది.. దానికి స్పందించి పార్లమెంటు ఎన్నికలలో బహిరంగ సభ లో పాల్గొన్న రేవంత్ రెడ్డి డంపు యాడ్ ద్వారా కాలుష్యం తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని తెలిసి ఇక నుండి ఇబ్బందులు తొలగిపోతాయని యంత్రాల ద్వారా కాలుష్యం కాకుండా ప్రజల ఇబ్బంది కలగకుండా చూస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం జరిగింది కానీ ఇప్పటివరకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తుంది ప్రభుత్వం వెంటనే కాలుష్యం కోరల నుండి ప్రజలం కాపాడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

డిసెంబర్ 10 నుండి 26 వరకు సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వాడవాడలా పండగ వాతావరణం లాగా పార్టీ ఉ ద్యమాలు నడిపిన నాయకత్వం పాల్గొన్న వారి చరిత్రను ప్రజలకు తెలుపుకుంటూ నగరంలో వాడవాడలా విస్తరించుటకు కార్యకర్తలు నాయకులు కృషియాల్సిందిగా సిపిఐ జిల్లా కార్యదర్శి కోరారు నగరంలో పేద ప్రజలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె..బిక్షపతి ప్రభుత్వానికి కోరారు ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్. మండల కార్యదర్శి జిల్లా కార్య వర్గసభ్యులు మునగాల బిక్షపతి.. జిల్లా సమితి సభ్యులు మాలోతు శంకర్ నాయక్.. స్వరూప.. రమేష్.. తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్ చార్జెస్ పెంచడాన్ని హర్షిస్తూన్న కాంగ్రెస్ నాయకులు

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 05: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టల్ విద్యార్థిని, విద్యార్థులకు కాస్మెటిక్ చార్జెస్ పెంచిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తుంగతుర్తి నియోజకవర్గ కేంద్ర కాంగ్రెస్ యువజన నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగాతుంగతుర్తి టౌన్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొంకూరి రమేష్ గారు మాట్లాడుతూ పేద విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదవాలని తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా డ్రాపోర్ట్స్ విద్య కొనసాగుతుందని దానిని నిర్మూలించి తెలంగాణ పునర్నిర్మాణం చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పేదలకు నాణ్యమైన విద్య వైద్యం అందించడం కోసం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. వసతి గృహాల్లో మెనూ తప్పకుండా పాటించాలని,పాటించకుండా వ్యవహరించిన వార్డెన్స్ పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తుంగతుర్తి



నియోజకవర్గం కేంద్రంలో ఉన్నటువంటి వసతి గృహాలను పున ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక శాసనసభ్యులు మందుల సామేల్ గారు చర్యలు తీసుకోవాలని కోరారు. వివిధ గ్రామాలలో వసతి గృహాల గురించి అవగాహన కలిగించేలా చేయాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కొండగడుపుల నవీన్,బొంకూరి రంజిత్, మరికంటి అశోక్,దంతాలపల్లి సురేందర్, మరికంటి హరికృష్ణ, దంతాలపల్లి మనోజ్ తదితరులు ఉన్నారు.

# తాసిల్దార్ కి వినతి పత్రం అందించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్



ధర్మసాగర్ నవంబర్ 5 (నమస్తే హైదరాబాద్): హనుమకొండ మండలంలోని ధర్మసాగర్ మండలంలో ధర్మసాగర్ గ్రామమునంద సర్వే నంబర్ 1058 లోని ప్రభుత్వ భూమి గత 18 సంవత్సరాల క్రితం నిలువ నీడలేని ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు గుడిసెలు వేసుకుని చిన్న చిన్న రేకుల షెడ్లతోటి జీవనం కొనసాగిస్తున్నారు గత పది సంవత్సరాలుగా ప్రభుత్వము పట్టించకపోవడంతో నిరుపేదలు నిలువ నీడ లేక తినడానికి తిండి లేక సరియైన వైద్య సౌకర్యం లేక నాన్న ఇబ్బందులు పడుచున్నారు ఈ ప్రభుత్వంలోనైనా ప్రతి పేద వాడిని గుర్తించి వారికి కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సిపిఐ ధర్మసాగర్ మండల సమితి ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండల తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ మండల కార్యదర్శి కొట్టే వెంకటేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల బిక్షపతి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మాలోత్ శంకర్ నాయక్, సిపిఐ సీనియర్ నాయకులు సింగారపు కొమురయ్య, వల్లెపు సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ కు యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో ఘన సన్మానం



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 05: తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం రైతు వ్యవసాయ సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ గారి నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేశారు.రాబోయే రోజుల్లో చట్టసభల్లో ఉండాలని అలాగే ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండారాజు, తెలంగాణ యువజన కాంగ్రెస్ నాయకులు కొమ్ము జోహార్, తెలంగాణ యువజన కాంగ్రెస్ నాయకులు కోరుకొప్పుల నరేష్ గౌడ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సోషల్ మీడియా సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రామదుగు నవీన్, అక్కినపల్లి నరేష్, మద్దిరాల మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పులిగిర్ల లింగన్న, మిట్ట గడుపుల నవీన్, తుంగతుర్తి మండల మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, దుశెట్టి శ్రీకాంత్ గౌడ్, చింతకుంట్ల హరీష్, మరికంటి వెంకటేష్, బొంకూరి రంజిత్, సందు వంశీ యాదవ్, మరికంటి అశోక్, కొండగడుపుల నవీన్, ఉప్పుల మహేష్, కుంభం మహేష్, వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనలో భాగంగా హౌస్ లిస్టింగ్ చేస్తున్న పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్



నాగారం, నమస్తే హైదరాబాద్ :( నవంబర్ 5) ప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య మరియు కుల గణన కార్యక్రమం లో భాగంగా మంగళవారం నాగారంలో ఏనుమారాటర్స్ ప్రతి ఇంటికి హౌస్ లిస్టింగ్ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ నవంబర్ ఆరో తారీకు నుండి కులగణన కోసం అధికారులు మీ ఇంటికి వచ్చినప్పుడు తమ వివరాలు తెలియజేసి అధికారులకు సహకరించాలని గ్రామ ప్రజలకు తెలియచేశారు. ఒకవేళ మీ ఇంటికి డోర్ స్టికర్ వేయకుండ, హౌస్ లిస్టింగ్ చేయకుండా మిస్ అయితే గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కారోబార్ చిప్పలపెళ్ళి మల్లయ్య,అంగన్వాడీ కార్యకర్త, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ చదువుకు డబ్బులు లేక కూలి పనులకు వెళుతున్న గౌతమి

- సీటు వచ్చినా ఫీజు కట్టలేని అనాధ బిడ్డ
- నాడు కూలీ పనులతో అనాధ బిడ్డగా పెరిగిన గౌతమి
- నేడు మంచిర్యాల వైద్య కళాశాలలో వైద్య విద్యార్థిగా ఉన్నా తన కల నెరవేరేనా..





నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 05: వైద్యురాలు కావాలన్నది అనాధ బిడ్డ తపన అందుకోసం కూలి పనులు చేస్తూనే కష్టపడి చదివింది నీట్ లో 507 మార్కులు సాధించింది మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు రావడంతో కనీసం పుస్తకాలు , దుస్తులు మరియు ఫీజులకు డబ్బులు లేక ఎప్పటిలాగే తాత, నానమ్మలతో కూలి పనులకు వెళుతుంది. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెంపటి గ్రామానికి చెందిన శిగ గౌతమి చిన్నతనంలోనే మూడేళ్ల వయస్సు ఉన్నప్పుడే తల్లిదండ్రులు మృతి చెందారు. ఆమె బాగోగులను తాత శిగ రాములు, నాయనమ్మ వెంకటమ్మలు చూసుకునేవారు. గ్రామంలోని సర్కారు బడిలో ఐదో తరగతి ఆ తర్వాత పది మరియు ఇంటర్ మీడియట్ వరకు పసునూర్ ఆదర్శ పాఠశాలలో 10వ, తరగతి మరియు ఇంటర్ కాలేజీలోనే టాపర్ గా నిలిచి కళాశాలకే ఆదర్శమైనది. వైద్యురాలు కావాలనే కోరికతో మొదటి ప్రయత్నంలోనే నీట్ పరీక్ష కు హాజరై దంత వైద్య కళాశాలలో సీట్ సాధించారు దంత వైద్యురాలు కావడం ఇష్టం లేక మళ్లీ నీట్ రాయాలనుకున్న అనాధ బిడ్డకు ఆర్థిక సమస్యలు గుదిబండగా మారాయి. అయినప్పటికీ నానమ్మ పుస్తెలతాడు తాకట్టుపెట్టి హైదరాబాదులో కోచింగ్ కు పంపి మరో ప్రయత్నం చేసి మెరుగైన ర్యాంకు సాధించి ఇటీవల జరిగిన ఎంబిబిఎస్ కౌన్సిలింగ్ లో మంచిర్యాల ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించింది. ఆమె లక్ష్యం నిరుపేదలకు వైద్యం అందించడమే తమ ధ్యేయంగా ఉన్నప్పటికీ తల్లిదండ్రులు దూరమైన పదో తరగతిలో 10 /10, ఇంటర్మీడియట్ బైపిసి లో 922/1000 మంచి మార్కులు సాధించిన గౌతమి డాక్టర్ కావాలనే లక్ష్యంతో ఏడాదిగా తాతా-నానమ్మలతో పాటు కూలి పనులకు వెళుతూనే నీట్ పరీక్షకు సిద్ధమైంది నీట్ లో 507 మార్కులు ( 1,92,000 )ర్యాంకు సాధించడంతో అనాధగా మారిన నన్ను చేరదీసిన తాతా నానమ్మలు సంతోషపడ్డారు. మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు లభించినప్పటికీ చదువుకోవడానికి ఏటా 1,50,000 ఖర్చు అవుతుందని అంత ఆర్థిక స్తోమత లేకపోవడంతో చేసేది లేక కూలి పనులకు వెళ్లాల్సి వస్తుంది .ఆస్తులు అమ్మి ఫీజు కడదాం అనుకున్న అలాంటివి ఏమీ లేకపోవడంతో దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేస్తే తమ బిడ్డ ఆశ నెరవేరుతుందని తాతా నానమ్మలు వేడుకుంటున్నారు. నిరుపేద అనాధ వైద్య విద్యార్థికి హాస్టల్ ఇతరత్రా ఖర్చులకు సంవత్సరానికి లక్షన్నర అవసరం కావడంతో ఏం చేయాలో తెలియక కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు. పెద్ద మనసున్న దాతలు తోచిన సహాయం చేయాలని అనాధ వైద్య విద్యార్థి మంచి మనసున్న మారాజులను వేడుకొంటుంది. నిరుపేద అనాధ వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం అందించి ఉదారాత చాటుకోవాలని తాత నానమ్మలు కోరుకుంటున్నారు.

# పంట భలే ఏపుగా పెరిగింది అనుకునేరు..



అనుకున్నది ఒక్కటి.. అయ్యింది ఒక్కటి.. అన్నట్లుగా మారింది ఓ వ్యక్తి ప్లాన్..! పంటలు సాగు చేయాల్సిన చోట గంజాయి మొక్కలు సాగు చేసి లక్షలు సంపాదించాలని ప్లాన్ వేసాడు ఒక అతను. కానీ అది కాస్తా ఫెయిల్ అవ్వడంతో పెద్ద షాక్ తగిలింది. పంటలు సాగు చేస్తే వచ్చే దిగుబడి అమ్మకాలకు పదో పరక వస్తుందని భావించిన మాసుల గౌస్ షోద్దీన్ అనే వ్యక్తి.. గంజాయి మొక్కలను సాగు చేసి.. వాటిని అమ్మి లక్షలు గడిచాలని ఆశపడ్డాడు. చివరికి ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడి ఊసలు లెక్కపెడుతున్నాడు.వివరాల్లోకి వెళితే.. మాసుల గౌస్ సొద్దిన్ అనే వ్యక్తి తనకున్న భూమిలో పంట సాగుకు బదులు 39 గంజాయి మొక్కలను సాగు చేశాడు. ఈ సమాచారం తెలుసుకున్న సంగారెడ్డి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ మధుబాబు, ఎస్ఐ నాగేందర్ సిబ్బందితో కలిసి 2019 ఏప్రిల్ 2న గంజాయి మొక్కలపై దాడులు నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఆపై గౌస్ సోద్దిన్‌పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం తక్కడుపల్లి గ్రామంలో ఈ ఘటన 2019లో చోటు చేసుకుంది. కాగా నేడు మంగళవారం సంగారెడ్డి అడిషనల్ జిల్లా ప్రధాన జడ్జి నిందితుడు గౌస్ సోద్దీన్‌కు ఐదేళ్ల జైలు శిక్ష, రూ 25,000 జరిమానా విధిస్తున్నట్లు తీర్పు వెలువరించారు.

# సినిమా



## మతిపోగొట్టేస్తోన్న మన్మథుడు హీరోయిన్



టాలీవుడ్ ఇండస్ట్రీలో వచ్చిన ఎన్నో లవ్ స్టోరీస్ ఇప్పటికీ జనాల మదిలో నిలిచిపోయాయి. అందమైన ప్రేమకథకు ఎమోషన్ జోడించి తెరకెక్కించిన చిత్రాలకు అడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తుంది. అలాంటి చిత్రాల్లో మన్మథుడు ఒకటి. ఈ చిత్రం విడుదలై 20 ఏళ్లు పూర్తైనా ఇప్పటికీ ఈ సినిమాకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఈ సినిమా వస్తుందంటే చాలు జనాలు టీవీలకు అతుక్కుపోతుంటారు. టాలీవుడ్ అందగాడు అక్కినేని నాగార్జున రొమాంటిక్ పాత్రలో నటించిన ఈ సినిమాను చూడని తెలుగు ప్రేక్షకుడు ఉండడు. డైరెక్టర్ విజయ్ భాస్కర్ తెరకెక్కించిన ఈ సినిమాకు అప్పట్లో ఓ రేంజ్ రెస్పాన్స్ వచ్చింది. త్రివిక్రమ్ స్టోరీ, డైలాగ్స్ అందించిన ఈ సినిమా నాగార్జున కెరీర్ లోనే వన్ ఆఫ్ ది బెస్ట్ క్లాసిక్ మూవీగా నిలిచింది. ఈ సినిమాలో సోనాలి బింద్రే, అన్షు అంబానీ హీరోయిన్లుగా నటించారు. ఇందులో నాగార్జున, సోనాలి బింద్రే, అన్షు అంబానీ లవ్ ట్రాక్స్ ప్రేక్షకులను కట్టిపడేశాయి.ముఖ్యంగా ఈ సినిమాతో తెలుగు అడియన్స్ హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది అన్షు అంబానీ. ఎప్పటికీ ఆమె పాత్ర ప్రేక్షకుల మదిలో గుర్తుండిపోతుంది. ఈ సినిమాలో నటనకు గానూ ఉత్తమ సహాయ నటిగా ఫిల్మ్ ఫేర్ అవార్డ్ దక్కించుకుంది. తొలి చిత్రంతోనే టాలీవుడ్ ఇండస్ట్రీలో క్రేజ్ సంపాదించుకున్న అన్షు.. ఈ సినిమాలో కనిపించింది కాసేపే అయినా తనకంటూ అభిమానులను గెలుచుకుంది. ఈ మూవీ తర్వాత ప్రభాస నటించిన రాఘవేంద్ర సినిమాలోనూ నటించింది. కానీ యాధృచ్చికంగా ఆ రెండు సినిమాల్లోనూ ఆమె పాత్రలు మరణించినవే. ఆ తర్వాత మిస్సమ్మ సినిమాలో గెస్ట్ రోల్ చేసింది.అయితే మన్మథుడు , రాఘవేంద్ర తర్వాత తనకు మళ్లీ అలాంటి పాత్రలే రావడంతో లండన్ వెళ్లిపోయి అక్కడే సెటిల్ అయిపోయింది అన్షు. అక్కడే వ్యాపారవేత్త సచిన్ సగ్గార్ ను వివాహం చేసుకుంది. వీరికి బాబు, పాప ఉన్నారు. లండన్‌లో ఇన్‌స్పిరేషన్ కౌచర్ అనే డిజైనింగ్ షాప్ నిర్వహిస్తున్న అన్షు.. ఇప్పుడు సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అయ్యింది. అలాగే సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ లేటేస్ట్ ఫోటోషూట్స్ షేర్ చేస్తుంది. తాజాగా అన్షు షేర్ చేసిన ఫోటోస్ చూసి ఆశ్చర్యపోతున్నారు నెటిజన్స్. అప్పటికీ ఇప్పటికీ అన్షు ఏమాత్రం మారలేదంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# మందు బాబులకు అలర్ట్..



మద్యపానం ఆరోగ్యానికి మంచిది కాదు.. ఈ అలవాటు అన్ని రకాలుగా గుల్ల చేస్తుంది. మద్యం తాగేవారిని.. అతని మొత్తం కుటుంబాన్ని చిన్నాభిన్నం చేస్తుంది. ఆల్కహాల్ మన శరీరానికి అత్యంత హాని కలిగిస్తుందంటే.. గుండె, కాలేయం, మెదడుతో సహా అనేక అవయవాలు దీని బారిన పడతాయి.. అంతేకాకుండా మద్యం వల్ల మూత్రపిండాలు తీవ్రంగా దెబ్బతింటాయి. మూత్రపిండాలు మనకు చాలా ముఖ్యమైన అవయవం.. దాని పని శరీరం నుండి విష పదార్థాలను ఫిల్టర్ చేయడం.. తద్వారా వ్యాధులు సంభవించవు.ఆల్కహాల్ తీసుకోవడం శరీరంలోని అన్ని భాగాలకు హానికరం.. అయినప్పటికీ, ఇది కిడ్నీలను కూడా చెడుగా ప్రభావితం చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఆల్కహాల్ వల్ల కిడ్నీలు సక్రమంగా పని చేయలేక, ఆ తర్వాత కిడ్నీలకు సంబంధించిన వ్యాధులు వస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అతిగా తాగడం వల్ల మన కిడ్నీలు ఎలా పాడవుతాయో ఇప్పుడు తెలుసుకోండి..

మద్యం వల్ల కిడ్నీ ఎలా దెబ్బతింటుందో తెలుసా..

కిడ్నీ పనితీరుపై ప్రభావం: ఆల్కహాల్ తాగడం వల్ల కిడ్నీలో రక్తప్రసరణ పెరుగుతుంది. దీని వల్ల కిడ్నీలపై అదనపు ఒత్తిడి పడుతుంది.. అటువంటి పరిస్థితిలో, మూత్రపిండాల పనితీరు తగ్గుతుంది. ఒక్కసారి మీ కిడ్నీలు చెడిపోతే, మీరు అనేక వ్యాధుల బారిన పడవచ్చు.కిడ్నీలో వాపు: మద్యపాన అలవాట్లను నియంత్రించుకోని వారి కిడ్నీలో వాపు పెరుగుతుంది. దీని తరువాత, మూత్రపిండాలలో తీవ్రమైన నొప్పి ఉంటుంది. ఇది కొన్నిసార్లు భరించలేనిదిగా మారుతుంది.

కిడ్నీలు చెడిపోయే ప్రమాదం: ఇన్ని ఇబ్బందులు ఎదుర్కొన్న తర్వాత కూడా మీరు మద్యం సేవించడం మానేయకపోతే, దీర్ఘకాలికంగా కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం పెరుగుతుంది. కిడ్నీలు చెడిపోయిన వారు జీవితాంతం డయాలసిస్ చేయించుకోవాల్సి ఉంటుంది.

మూత్రపిండాలను ఎలా కాపాడుకోవాలంటే..

కిడ్నీలు మనకు చాలా విలువైనవి.. అవి లేకుండా జీవితం కష్టం అవుతుంది. అటువంటి పరిస్థితిలో ఈ అవయవాన్ని కాపాడుకోవడం మన స్వంత బాధ్యత. అన్నింటిలో మొదటిది మద్యపానానికి పూర్తిగా దూరంగా ఉండాలి.

కిడ్నీల పనితీరులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రోజంతా 7 నుంచి 8 గ్లాసుల నీరు తాగాలి.

ఇది కాకుండా, మీరు నిమ్మ నీరు %-% కొబ్బరి నీరు వంటి ఆరోగ్యకరమైన పానీయాల ద్వారా మూత్రపిండాలను శుభ్రం చేయవచ్చు.

అంతేకాకుండా.. మంచి జీవనశైలిని అవలంభించడం, ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవడం లాంటివి చేయాలి..

ఏమైనా కిడ్నీలకు సంబంధించిన సమస్యలుంటే.. వెంటనే వైద్య నిపుణులను సంప్రదించాలి.

## వాట్సాప్ గ్రూప్‌లో జాయిన్ అయితే రూ.50 లక్షలు హాంఫట్..




హైదరాబాద్‌కు చెందిన 63 ఏళ్ల వ్యక్తి ఓ వాట్సాప్ గ్రూప్ ద్వారా నిర్వహించిన మోసపూరిత స్టాక్ మార్కెట్ స్కీమ్‌కు బలి అయ్యాడు. స్టాక్ డిస్కషన్ గ్రూప్ అనే వాట్సాప్ గ్రూప్‌లో చేరిన వ్యక్తితో గ్రూప్ అడ్మినిస్ట్రేటర్ కునాల్ సింగ్ తన స్టాక్ ట్రేడింగ్ మార్గదర్శకత్వం మునుపటి క్లయింట్‌లకు అసాధారణమైన రాబడిని తెచ్చిపెట్టిందని పేర్కొంటూ తనను తాను ప్రఖ్యాత ఆర్థిక సలహాదారుగా పరిచయం చేసుకున్నాడు. స్టాక్ ట్రేడింగ్, పెట్టుబడికి సంబంధించిన వ్యూహాలను నేర్చుకోవాలనే ఆశతో ఆ వ్యక్తి ప్రతిపాదిత ఆన్‌లైన్ తరగతుల్లో చేరాలని నిర్ణయించుకున్నాడు. వాట్సాప్ గ్రూప్‌లో షేర్ చేసిన లింక్‌ల ద్వారా సెషన్‌లు నిర్వహిస్తామని తెలపడంతో స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడిపై ఆసక్తి ఉండడంతో ఈ క్లాస్‌లో జాయిన్ అయ్యారు. దీంతో బాధితుడిని స్కైరిమ్ క్యాపిటల్ అనే ప్లాట్‌ఫారమ్ ద్వారా పెట్టుబడి పెట్టమని చెప్పడంతో అలాగే చేశాడు. మొదట్లో బాధితుడు చిన్న మొత్తాలలో పెట్టుబడి పెట్టించుకున్న మోసగాళ్లు మంచి లాభాలను అందించారు. దీంతో ఇంకా ఎక్కువ లాభాలు రావాలంటే ఎక్కువ పెట్టుబడి పెట్టాలని కోరడదంతో దఫదఫాలుగా రూ. 50 లక్షల పెట్టుబడి పెట్టాడు. అయితే ఆ వెబ్‌సైట్ ద్వారా బాధితుడు తన లాభాలను ఉపసంహరించుకోవడానికి ప్రయత్నించినప్పుడు అతని సాధ్యం కాలేదు దీంతో బాధితుడు తాను మోసపోయాయని గ్రహించుకుని సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. పెట్టుబడి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ బెదిరింపుల గురించి తెలియని వృద్ధులు చాలా అప్రమత్తంగా ఉండాలంటున్నారు. వాట్సాప్ గ్రూప్‌లు ఇతర ఏ సోషల్ మీడియాలో వచ్చిన సమాచారంపై ఒకటికి రెండుసార్లు ధ్రువీకరించుకోవాలని కోరుతున్నారు. ముఖ్యంగా ఆర్థిక సలహాదారులు, సంస్థలు సాధారణంగా వాట్సాప్ ద్వారా పని చేయరనే చిన్న విషయం గుర్తు ఉంచుకుంటే పెద్ద మోసాల నుంచి బయటపడవచ్చని చెబుతున్నారు. స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు అంతర్గతంగా ప్రమాదకరమనే విషయాన్ని పెట్టుబడిదారులు గ్రహించాలని కోరతున్నారు. ముఖ్యంగా ఏ ఆర్థిక నిపుణుడు 500 శాతం రాబడి వస్తుందని చెప్పరని, మోసపూరిత వాట్సాప్ గ్రూప్‌ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నారు.

# కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్..

కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు తన రిటెన్షన్ జాబితాను విడుదల చేయడంతో అభిమానులు పెద్ద షాక్‌కు గురయ్యారు. కారణం, 2024 సీజన్ టైటిల్‌ను గెలుచుకున్న శ్రేయాస్ అయ్యర్‌ను జట్టు నిలబెట్టుకోలేదు. అయ్యర్ గత మూడు సీజన్లలో %ఖఖ=%లో భాగంగా ఉన్నాడు. కానీ, ఇప్పుడు అతను మెగా వేలంలోకి ప్రవేశించవలసి ఉంటుంది. అయ్యర్‌ను రిటైన్ చేసిన తర్వాత, ఫ్రాంచైజీ తన కెప్టెన్‌ను కొనసాగించాలని కోరుకుంటుందని, అయితే, అతన్ని కొనసాగించాలని కోరుకోలేదని %ఖఖ= జజూా% వెంకీ మైసూర్ చెప్పుకొచ్చాడు. అయ్యర్ వేలానికి వెళ్లాలనుకుంటున్నట్లు మైసూర్ తెలిపాడు.ఇటువంటి పరిస్థితిలో, ఇప్పుడు అయ్యర్ నేరుగా వేలంలోకి ప్రవేశించనున్నాడు. ఈలోగా ఏ ఫ్రాంచైజీని సొంతం చేసుకుంటుందో, ఎంత చెల్లిస్తారో చూడాలి. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, చాలా ఫ్రాంచైజీలు అయ్యర్‌ను తమ జట్టులో చేర్చుకోవాలని యోచిస్తున్నాయి. అతడిని కెప్టెన్‌గా చేయాలనీ చాలా మంది చూస్తున్నారు.శ్రేయాస్ అయ్యర్ తన %ఖ్రూా% కెరీర్‌ను 2015 సంవత్సరంలో ప్రారంభించాడు. ఆ సమయంలో, ఢిల్లీ క్యాపిటల్స్ అతనిని తమ జట్టులో చేర్చుకుంది. అరంగేట్రం సీజన్‌లో, అతను మొత్తం 14 మ్యాచ్‌లు ఆడి 439 పరుగులు చేశాడు. ఇందులో అతను 4 అర్ధ శతకాలు సాధించాడు.రెండో సీజన్‌లో 6 మ్యాచ్‌లు ఆడి 30 పరుగులు చేశాడు. 2017 సంవత్సరంలో, అతను 300 కంటే ఎక్కువ పరుగులు చేశాడు. 2018 సంవత్సరంలో, సీజన్ మధ్యలో గౌతమ్ గంభీర్ కెప్టెన్సీని విడిచిపెట్టడంతో అతను జట్టుకు కెప్టెన్‌గా నిలిచాడు. 2019లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు శాశ్వత కెప్టెన్‌గా నియమితులయ్యాడు. అయ్యర్ జట్టు పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. 2012 తర్వాత మొదటిసారి ప్లేఆఫ్‌కు అర్హత సాధించింది. కానీ, రెండో క్వాలిఫయర్‌లో చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ఓడిపోయింది.2020లో అయ్యర్ ఢిల్లీని ఫైనల్‌కు తీసుకెళ్లాడు. ఢిల్లీ తొలిసారి ఫైనల్ ఆడింది. ఆ తరువాత, అతను 2022 సంవత్సరంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌లో చేరాడు. అయ్యర్ తొలి సీజన్‌లో %ఖఖ=% తరపున మొత్తం 14 మ్యాచ్‌లు ఆడి 401 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 3 అర్ధ సెంచరీలు సాధించాడు. అతను 2023 సంవత్సరంలో మొత్తం సీజన్‌ను కోల్పోయాడు. ఆ తర్వాత, 2024లో, అతను జట్టులోకి తిరిగి వచ్చి జట్టు ఛాంపియన్‌గా నిలిచాడు. ఈ సమయంలో, అయ్యర్ రెండు అర్ధ సెంచరీలతో మొత్తం 351 పరుగులు చేశాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..